**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 301 | మంగళవారం 3-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## గురుకుల విద్యార్థులతో పనులు చేయించడం దుర్మార్గం: జాన్ వెస్లీ



**హైదరాబాద్, జూన్ 2:** రాష్ట్రంలో 240 గురుకులాల్లో 1200 మంది అసిస్టెంట్ కేర్‌టేకర్లను తొలగించి, అక్కడి విద్యార్థులతో మరుగుదొడ్లు, తరగతి గదులను, విద్యాసంస్థ ఆవరణను శుభ్రం చేయించాలనుకోవడం దుర్మార్గమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. గురుకులాల విద్యార్థుల గురించి అనుచితంగా మాట్లాడిన గురుకుల కార్యదర్శి వ్యాఖ్యలను సీపీఎం ఖండిస్తోందని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై ప్రభుత్వం విచారణ చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గౌలిదొడ్డి, చిలుకూరు వంటి ప్రతిష్ఠాత్మక గురుకులాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 95% మార్కులు వస్తేనే రెండో సంవత్సరం అడ్మిషన్ ఉంటుందన్న నిబంధన ఎత్తివేయాలన్నారు.



# ప్రగతే మా పథం

- రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతాం
- 2047కి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- న్యూయార్క్, టోక్యోతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ
- రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- 9 మంది ప్రముఖులకు నగదు పురస్కారాలు
- రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని, అమిత్ షా, ఖర్గే, రాహుల్

**హైదరాబాద్, జూన్ 2 :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పారదర్శక పరిపాలనతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. 2047 నాటికి తెలంగా ణను నంబర్‌వన్ స్థానంలో నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి జాతీయ జెండాను ఆవిష్కరించి.. సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్ర మానికి జపాన్‌లోని కిటాక్యుషు నగర మేయర్ కజుహిసా టకేచీ.. అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల నుద్దేశించి సీఎం మాట్లాడుతూ.. తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న ప్రణాళికలను వివరించారు. "2047 నాటికి తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నాం. ఆ దిశగానే 'తెలంగాణ రైజింగ్-2047' భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. వాటిని నెరవేర్చే ప్రయత్నాలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజల ఆలోచనలే ఆచరణగా ముందుకెళుతున్నాం" అని సీఎం రేవంత్ అన్నారు. సామాజిక తెలంగాణ కోసం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణను, ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి పలు చర్యలు చేపట్టినట్లు సీఎం రేవంత్ చెప్పారు. మూసీ పునరుజ్జీవ పథకం, ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, మెట్రో రైలు విస్తరణ ప్రణాళికలు, విమానాశ్రయాలు, రీజినల్ రింగ్ రోడ్డు వంటి అంశాలను వివరించారు. ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని, ఇందుకోసం 27 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని చెప్పారు. యువత మన భవిష్యత్తు అని, అందుకే తమ ప్రభుత్వం 16 నెలల్లోనే 60 వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలు అందించిందని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి అమలు చేస్తున్నామని, సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి రూ.లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నామని అన్నారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. న్యూయార్క్, టోక్యో నగరాలతో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు.

## వైమానిక రంగంలో అద్భుత అవకాశాలు

**విదేశీ సంస్థలు పెట్టుబడులతో రావాలి**

**విమానాల తయారీ కేంద్రంగా భారత్**

**ఐఏటీఏ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ**



**న్యూఢిల్లీ:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భారత వైమానిక రంగం పెట్టుబడులకు అద్భుత అవకాశాల గని అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) వార్షిక సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి భారత విమానాల నిర్వహణ, మరమ్మతులు, కార్యకలాపాల (ఎంఆర్‌ఓ) రంగం 400 కోట్ల డాలర్ల స్థాయికి చేరనుందన్నారు. భారత్‌ను విమానాల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని భారత్‌ను ఒక మార్కెట్‌గా కాకుండా.. వాల్యూ చెయిన్ లీడర్‌గా చూడాలని కోరారు. దేశీయ విమానయాన పరంగా చూస్తే ప్రస్తుతం భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఎదిగిన విషయాన్ని ప్రధాని గుర్తు చేశారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు విమానయానాన్ని దగ్గర చేసేందుకు తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉడాన్ పథకం భారత విమానయాన చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమన్నారు. కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్నా ఈ సంవత్సరం అంతర్జాతీయ విమానయాన సంస్థలు 97,900 కోట్ల డాలర్ల (సుమారు రూ.83.59 లక్షల కోట్లు) ఆదాయంపై 3,600 కోట్ల డాలర్ల (సుమారు రూ.3.07 లక్షల కోట్లు) లాభాలు ఆర్జించే అవకాశం ఉందని ఐఏటీఏ అంచనా. గత ఏడాదితో పోలిస్తే ఇది 360 కోట్ల డాలర్లు ఎక్కువని ఐఏటీఏ డైరెక్టర్ జనరల్ విల్లీ వాల్ష్ ప్రకటించారు. ప్రస్తుతం విమానయాన రంగం ప్రపంచ జీడీపీలో 3.9 శాతం వాటా కలిగి ఉందన్నారు. భారత విమానయాన రంగం జీడీపీకి 560 కోట్ల డాలర్లు (సుమారు రూ.47,818 కోట్లు) సమకూరుస్తూ నేరుగా 3,69.700 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తోందన్నారు. ఖర్చులు, పన్నుల భారం పెరుగుతున్నా పదేళ్ల క్రితంతో పోలిస్తే విమానయాన సంస్థల వాస్తవ ఖర్చులు 40 శాతం వరకు తగ్గాయని ఐఏటీఏ డైరెక్టర్ జనరల్ అన్నారు. పరోక్షంగా విమానయాన రంగంతో ముడిపడి ఉన్న పర్యాటక రంగాన్ని కూడా కలుపుకుంటే భారత విమానయాన రంగం 77 లక్షల మందికి ఉపాధి, జీడీపీకి 1.5 శాతం సమకూరుస్తోందన్నారు.

## తెలంగాణలో ఎకో టౌన్ నమూనా

**కిటాక్యుషు మేయర్‌తో భేటీలో సీఎం రేవంత్**

**హైదరాబాద్, జూన్ 2:** జపాన్‌లోని కిటాక్యుషు నగరం తరహాలో హైదరాబాద్‌లో ఎకో టౌన్ నమూనాను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకోసమే అనేక జపాన్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. సోమవారం కిటాక్యుషు నగర మేయర్ కజుహిసా టకేచీ ప్రతిని?ధి బృందంతో ఐటీసీ కాకతీయ హోటల్‌లో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, కిటాక్యుషూ మధ్య పరస్పర సహకార ఒప్పందాలు జరిగాయి. అనంతరం కిటాక్యుషు నగర మేయర్‌తో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు కొత్త ప్రపంచ భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడం ద్వారా రాష్ట్ర పురోగతిని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు.

## తెలంగాణ సాహిత్యం సంస్కృతి సమ్మున్నతంగా విస్తరించేలా జాగృతి కృషి

**ఆవిర్భావ వేడుకల్లో భాగంగా యువ కెరటాలు కవుల సమ్మేళనం....**

**ఎమ్మెల్సీ,జాగృతి వ్యవస్థాపకురాలు కవిత.**






**తొవ్వ, ప్రతినిధి.** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సంస్కృతి సాంప్రదాయాలు నాలుగు దిశలో విస్తరించేలా జాగృతి కృషి చేస్తుందని జాగృతి ఆవిర్భావమే తెలంగాణ సంస్కృతిక వైభవాన్ని పునర్ నిర్మించేందుకు అని జాగృతి వ్యవస్థాపకురాలు ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన "తెలంగాణ యువ కెరటాలు" యువ కవుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.యువ కవులు, కవయిత్రులు తెలంగాణలోని అనేక అంశాలను స్పృశిస్తూ లోతైన అవగాహనతో వినిపించిన కవితలు ఆలోచింప చేసాయని. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, బంజారా భాషల్లో కవిత్వం వ్రాసి వినిపించిన కవులను ఈ సందర్భంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కవులు రచయితలు జాగృతి నాయకులు కళాకారులు పాల్గొన్నారు తెలంగాణ సాహిత్యం, సంస్కృతులను సమున్నతంగా నిలిపే దిశగా తెలంగాణ జాగృతి కృషి సదా కొనసాగుతూ ఉంటుధన్నారు

## వరి నాట్లు వేసే నాటికి రైతు భరోసా

**బీఆర్ఎస్ హయాంలో 'రైతు సంక్షోభం'**

**అప్పులన్నీ తీర్చుతూ వ్యవస్థలను చక్కదిద్దుతున్నాం: మంత్రి తుమ్మల**



**హైదరాబాద్, జూన్ 2 :** వరి నాట్లు వేసే నాటికి రైతులందరికీ రైతు భరోసా అందించి తీరతామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై కొందరు బీఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. వారి ఇంటిలో కుంపటి ఆర్పుకోలేక తమపై విమర్శలు చేస్తే.. తాము అంతకు రెండింతలు విమర్శించి తీరతామని అన్నారు. గత పాలకులు రైతు రుణమాఫీ ఎలా చేశారో రైతులకు తెలుసని, వారి పాపాలతో గత ఐదేళ్లు రైతు సంక్షేమ పథకాలు మట్టిపాలయ్యాయని మండిపడ్డారు. అన్ని వ్యవస్థలు, సంస్థలను అప్పుల్లోకి నెట్టి వెళ్లిపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులన్నీ తీర్చుతూ, వ్యవస్థలను చక్కదిద్దుతూ రైతు సంక్షేమాన్ని గాడిలో పెట్టిందన్నారు ఒకేసారి రూ.35వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదని గుర్తుచేశారు. కేంద్రం నుంచి పథకాలు తెచ్చుకోకుండా, నిధులు రాకుండా చేశారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేంద్ర పథకాలను గాడిలో పెట్టామని, రైతులకు బిందుసేద్యం వంటి పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నిర్వాకంతో రైతు సంక్షేమం దెబ్బతిన్నదని, విత్తన సంస్థలకు రూ.350కోట్లు అప్పులుపెడితే తామే వాటిని తీర్చామని తుమ్మల తెలిపారు. బీఆర్ఎసది మాటల ప్రభుత్వమైతే తమది చేతల ప్రభుత్వమని మంత్రి తుమ్మల విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఎగ్గొట్టిన రైతు బంధును తాము వచ్చాక రూ.7,600 కోట్లు చెల్లించామని తెలిపారు. పంట నష్టం సంభవించినపుడు రైతులను కనీసం పరామర్శించలేదని గత సర్కారును విమర్శించారు. రైతుబంధు పేరు చెప్పి వ్యవసాయ యాంత్రీకరణ, పంటల బీమా, డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలను అటకెక్కించారని మండిపడ్డారు. రుణమాఫీ సగం మందికే చెల్లించారని ఆరోపించారు. తాము రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని చెప్పారు. గత సర్కారు వరి వేస్తే ఉరి అని భయపెడితే.. తాము సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ, రైతులందరికీ డ్రిప్ పరికరాల అందజేత, విత్తన సబ్సిడీ, అన్ని పంటలకు మద్దతు ధర, శిక్షణ కార్యక్రమాలు, మట్టి నమూనా పరీక్షలు, ఇలా అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తుమ్మల ఒక ప్రకటనలో తెలిపారు.

## నా పేరు కవిత... నేనెప్పుడూ ప్రజలపక్షమే

**రాష్ట్రం నుంచి ప్రపంచ స్థాయి సాహిత్యం రావాలి**

**పాలకులు ఎవరున్నా ప్రశ్నించాల్సిందే: ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్ సిటీ, జూన్2:** తెలంగాణ నుంచి ప్రపంచ స్థాయి సాహిత్యం రావాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. తెలంగాణ సాహిత్యం, సంస్కృతి వర్ధిల్లడం ద్వారానే ఈ నేల సమృద్ధిగా ఉంటుందన్నది తెలంగాణ జాగృతి విశ్వాసమని పేర్కొన్నారు. చిన్నారులు బతుకమ్మ పాటలు నేర్చుకోవడం ద్వారా, యువత సాహిత్య రంగంలోకి ప్రవేశించడం ద్వారా కనీసం మరో వందేళ్ల వరకైనా మన సంస్కృతి, సాహిత్యాలు విరాజిల్లుతాయని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ హాల్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం నిర్వహించారు.

# నేటి నుండి భూభారతి అవగాహన సదస్సులు

### ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : తాసిల్దార్ జి .వివేక్..



తొవ్వ, కేసముద్రం, జూన్ 02:
నేటి నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన చట్టం భూభారతి పై రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ గుండు వివేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సులు ఈనెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ అధికారులను రెండు టీములుగా చేసి ఆయా గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులకు ప్రజలందరూ పాల్గొని భూములకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆదేశానుసారం సంబంధిత భూ సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 3న అర్పణ పల్లి, రంగాపురం, 4న ఉప్పరపల్లి, అన్నారం, ధర్మారం తండ, 5న కోరుకొండ పల్లి, బేరువాడ, బోడమంచతండ, 6న భవాని గడ్డ తండా కాట్రపల్లి, పెద్దమోరి తండ, సర్వాపురం తండ, తాళ్లపూస పల్లి,9న గాంధీనగర్, కల్వల, మగ్రి తండా, నరసింహుల గూడెం, పెనుగొండ,10 న ఇంటి కన్నె, వెంకటగిరి, చంద్రు తండ, బిచ్చ నాయక్ తండ, సబ్ స్టేషన్ తండా,దన్నసరి, 11 న నారాయణపురం ,క్యాంపు తండ,పిక్లాతండ, భూక్య రాం తండా, మహమూబ్ పట్నం,సప్పిడి గుట్ట తండా, తౌర్య తండా, అమీనాపురం,12 న కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్ లో ఆయా గ్రామాల వారిగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - జెండా ఆవిష్కరణ చేసిన మండల అధ్యక్షులు తాత గణేష్



**బయ్యారం,తోవ్వ,జూన్ 2.**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బయ్యారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం మెయిన్ రోడ్ అంబేద్కర్ సెంటర్ నందు పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ జెండా ఆవిష్కరణ చేసి ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పొద్దుపొడుపును చూసిన తెలంగాణ బిడ్డలు, ఆనాటి చీకట్లను చీల్చుకుంటూ బయటికొచ్చిన రోజు జూన్ రెండు అని, ఆ మాట తలుచుకుంటేనే తెలంగాణ ప్రజల గుండె ఉప్పొంగుతుందని, ఇది ఒక దినోత్సవం కాదు వందల మంది వీరుల నెత్తురుతో వేల మంది త్యాగాలతో లక్షల మంది పోరాటాలతో పుట్టిన పండుగ ఇది. కథ కాదు తరతరాల ఆవేదన ఆత్మగౌరవ పోరాటగాథ అని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక కేసిఆర్ నాయకత్వ పరిపాలనలో ప్రగతిఫలాలు ప్రతి ఇంటికీ చేరాయని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరిశాయని తెలియజేస్తు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,ఐలయ్య,మురళి నాయక్, లక్ష్మణ్ నాయక్, జగన్, వీరన్న,రాంకోటి,శ్రీను, దేవోజి,నీలారపు సంపత్ యాదవ్,కీర్తి ఉదయ్, పోతుగంటి గణేష్,గణేష్,ఆర్.వి,రవి,చందు సందీప్,రచ్చ చంద్రమౌళి, మునేందర్, తొట్టి అనిల్,రాజేష్, లింగస్వామి, వీరబాబు,రావూ రిశరత్, పుల్లయ్య, రాము,యాకయ్య,సురేష్,బి.ఆర్.ఎస్. పార్టీ మండల మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బయ్యారం,తోవ్వ,జూన్ 2.**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం బయ్యారం మండలంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పి సిఈఓ పురుషోత్తం, ఎంపీడీవో విజయలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజు,వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాంజీ నాయక్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తిరుపతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయ్ కుమార్,యునాని హాస్పిటల్లో డాక్టర్ శంకర్, కొత్తపేట విద్యుత్ ఉపకేంద్రంలో ఏఈ సుమన్,సోసైటీ కార్యాలయంలో మూల మధుకర్ రెడ్డి, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



ప్రభుత్వ విద్యాలయాలలో, కళాశాలలో, ప్రభుత్వ వసతి గృహాలలో సిబ్బంది జెండా ఆవిష్కరించారు. బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీను,గాంధీ సెంటర్ నందు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర విశిష్టతను వివరించారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీలు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది తోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు తిరుమల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల శ్రీనివాస్,తిరుమల చంద్రరెడ్డి,వేల్పుల శ్రీనివాస్,తమ్మిశెట్టి వెంకటపతి,సుమన్, ఊకె రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి భూభారతి సదస్సులు : తహసిల్దార్ దశరథ

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: జూన్ 02**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లో జూన్ 3 నుండి జూన్ 20 వరకు నిర్వహించే భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని వలిగొండ మండల తహసిల్దార్ జి దశరథ తెలిపారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ డిప్యూటీ తహసిల్దార్ పల్లవి రెడ్డి, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, మనోహర్, సీనియర్ అసిస్టెంట్ ఏఆర్ఐ నగేష్ రెండు టీములు గా ఏర్పడి, ప్రతిరోజు రెండు గ్రామ పంచాయతీలలో భూభారతి సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఈ సదస్సులు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితాలు ప్రజలందరికీ అందాలి

### - తెలంగాణ 12వ అవతరణ దినోత్సవ - వేడుకలు సీనియర్ సివిల్ జడ్జి జి సబిత గారు పిలుపు



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 02**

తెలంగాణ కోసం ప్రాణాలర్పించి తెలంగాణను సాధించుకున్న అమరవీల అమరవీరుల త్యాగ ఫలితాలు ప్రజలందరికీ అందాలని సీనియర్ సివిల్ జడ్జ్ జి సబిత గారు అన్నారు. సోమవారం తెలంగాణ పన్నెండు అవతరణ దినోత్సవ వేడుకలు కోర్టు ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పేద పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సభలో మాట్లాడారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ ,సీనియర్ అడ్వకేట్ ఉయ్యాల హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, ప్రధాన కార్యదర్శి మొగులయ్య, బర్ల డేవిడ్, కెమెరామదాసు, బాతరాజు అశోక్ ,గాలి లింగయ్య ,ఏళ్ళ శ్రీశైలం, మామిడి వెంకటరెడ్డి, నోముల స్వామి ,దినేష్, బాలరాజు, శ్రవణ్ కుమార్, గడ్డం నరసింహ, సూపర్ ఇండెంట్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొవ్వ ,కేసముద్రం, జూన్ 02:**
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహాను భావుల ఆత్మబలిదానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# నేటి నుండి 13 వరకు భూభారతిపై రెవిన్యూ సదస్సులు

### -తాహశీల్దార్ నాగరాజు

**బయ్యారం,తోవ్వ, జూన్ 2.**



భూభారతిపై తెలంగాణ రాష్ట్రం రైతుల కోసం కొత్త చట్టాన్ని అమలుపరిచేందుకు మండలంలో నేటి నుండి 13 వరకు రెవిన్యూ సదస్సులు 17 రెవిన్యూ గ్రామ పరిధిలలో నిర్వహించడం జరుగుతుందని మండల తాహశీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా 3వ తేదిన గురిమెళ్ళ ,వెంకటాపురం.4న,గౌరారం ,కొమరారం.5న,మెట్ల తిమ్మాపురం,కంబాల పల్లి.6న,రామచంద్రపురం, లింగగిరి.9న, జగత్రావుపేట,కొత్తపేట.10న,గంధంపల్లి ఉప్పలపాడు. 11న, ఇర్సులాలాపురం సింగారం.12న,13న,బయ్యారం,ధర్మాపురం. 13న,కాచనపల్లి పరిధిలో ఉదయం 9 గంటల నుండీ 4 గంటల వరకు సమావేశాలను నిర్వహించనున్నట్లు ఈ అవకాశాన్ని మండల రైతులు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.

# ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పోరాడుదాం

### గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు.. గుగులోత్ కిషన్ నాయక్

తొవ్వ, ప్రతినిధి



ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించి 12 సంవత్సరాలు అవుతున్న తెలంగాణలో పీడిత శ్రామిక వర్గాలు నిరుద్యోగులు రైతాంగానికి నీళ్లు నిధులు నియామకాలు అంతంత మాత్రమే ఉన్నాయి.. నాడు వలసవాద ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణ దోపిడీకి గురై ఎన్నో త్యాగాల పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.. అయినా రాష్ట్రంలో దోపిడీ దౌర్జన్యాలు అన్యాయాలు నీళ్లు నిధులు నియామకాలు ఇప్పటికీ ప్రాధాన్యత లేకపోవడం విచారకరం పీడిత శ్రామిక నిరుద్యోగులకు రైతాంగానికి తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కోసం ప్రజా తెలంగాణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో టీపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మైస శ్రీనివాస్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగ నాయక్.. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు. సామ పాపన్న. గుజ్జు దేవేందర్ లాయర్లు మామిడాల సత్యనారాయణ .వాసం ఆనంద్. కొప్పుల రమేష్. చేపూరి గణేష్ . టిఆర్ఎస్ జిల్లా నాయకులు నీలేష్ రాయి. మాజీ వార్డ్ కౌన్సిలర్ దాసరి రావిష్.. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు

# కామ్రేడ్ బడుగు వెంకటయ్య 19వ వర్ధంతి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 02**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో కామ్రేడ్ బడుగు వెంకటయ్య 19వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని గుర్రం యాదగిరిరెడ్డి శాసనసభ్యులుగా ఉన్న సందర్భంలో పేద ప్రజల కొరకు పాటుపడి, ప్రజల మన్ననలు పొందాడని పోరాడే వానిదే ఎర్రజెండా అన్న విధంగా ప్రతి గ్రామంలో తిరుగుతూ గ్రామ శాఖలను ఏర్పాటు చేసి పార్టీ ప్రతిష్టతకు నిరంతరం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు .సిపిఐ మండల పార్టీ కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ రామన్నపేటలో ఎర్రజెండా పార్టీ అంటే బడుగు వెంకటయ్య అని పేద ప్రజలకు నిలువెత్తు మనిషి అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య ,ఊట్కూరి భగవంత, గంగాపురం వెంకటయ్య ,రచ్చ యాదగిరి, కడమంచి జగన్నాథం పంతులు ,వీరమల్ల ముత్తయ్య, సంగిశెట్టి పాండు, బడుగు సదా ,బడుగు రఘు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# చెన్నకేశ్వర స్వామి వార్షికోత్సవానికి శాశ్వత విరాళం అందజేసిన బూరుగు ఫ్యామిలీ

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 02**
రామన్నపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవానికి శాశ్వత నిధిలో భాగంగా రామన్నపేట పట్టణానికి చెందిన బూరుగు లింగయ్య - లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బూరుగు దశరథ, బూరుగు వెంకటేశం, కుటుంబ సభ్యులు సోమవారం చెన్నకేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, కమిటీ సభ్యులకు 20వేల రూపాయలను విరాళంగా అందజేశారు. చెన్నకేశ్వర స్వామి ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షికోత్సవంలో భాగంగా కళ్యాణ్ ఉత్సవానికి ఈ శాశ్వత విరాళం ఉపయోగపడుతుందని, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలిపారు. కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, సభ్యులు గోదాసు సుగ్రీవులకు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రతి దేవాలయంలో నిర్వహించే అన్నదాన, ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా శాశ్వత నిధులను ఏర్పాటు చేశామని, చెన్నకేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాలకు ఉపయోగపడే విధంగా శాశ్విత నిధిని ఏర్పాటు చేయతలి పెట్టామని అందులో భాగంగా బూరుగు లింగయ్య - లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు



మొదటి విరాళంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి రాధా కిషన్, గంజి నరేష్, సోమనరసింహ చారి (సుచిత్ర) గోపాల్, మునీశ్వర్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# జిలుగులు, పచ్చిరొట్ట విత్తనాల ధరలను తగ్గించాలి

**సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు**

**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 02**
భూమిలో సారాన్ని పెంచే పచ్చి రొట్ట, జీలుగు విత్తనా లు గతంలో 1100 ధర ఉండగా ఈ సంవత్సర ఖరీఫ్ సీజన్లో ధరలు రెండింతలు పెరిగాయని వెంటనే పెరిగిన ధరలను తగ్గించి రైతులకు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నేతలతో కలిసి మాట్లాడుతూ రకరకాల వరి ధాన్యాలను రైతులకు అంటగట్టడం వలన పంట దిగుబడి తగ్గి రైతులు దివాలా తీస్తున్నారన్నారు. మేలు రకమైన వరి ధాన్యం విత్తనాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నకిలీ విత్తనాలు అరికట్టాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన ఎరువు ధరలను తగ్గించాలని దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. రైతులు పంట పండించాలంటేధరలు తగ్గించి రైతులను ఆదుకోవాలి. రైతులు పండించిన వరిపంటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ను వెంటనే చెల్లించాలన్నారు. దరఖాస్తు 9చేసుకున్న ప్రతి రైతుకు నేరుగా బ్యాంకుల ద్వారా రుణాలు చెల్లించాలి




లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆగ్రహాన్ని చవిచూస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్, మండల నాయకులు తోట యాకన్న, వాంకుడొతుత్ బాలాజీ, గుగులోతు రవీందర్ తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేళ

## సబ్బండ వర్గాల ప్రజల ఆనందహేళా

**మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**తొవ్వ, నెల్లికుదురు, జూన్02**
ఆంధ్ర పెత్తందార్ల కబంధ హస్తాల నుంచి వీడిపోయి తెలంగాణ రాష్ట్రంగా అవతరించిన శుభదినం తెలంగాణ ప్రజల పండుగ రోజు ఈ రోజును రాష్ట్రం యావత్తు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతం తో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా స్థానికతహసిల్దార్ చందా నరేష్, మండల ప్రత్యేక అధికారి జినుగా మరియాన్న లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. త్వరలో చేపట్టే భూభారతి చట్టంతో అనేక భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అన్నారు. కాగా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో



తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జినుగా మరియాన్న, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై చిర్రా రమేష్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శారద, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ ఏ రామదాసు, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, విద్యుత్ కార్యాలయంలో ఏఈ సింధు, కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎంపీ ఓ బానోత్ పద్మ, కాంగ్రెస్ కార్యాలయాల్లో మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుమద్ది రాజేష్ పటేల్, టిఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, లు జాతీయ జెండాను ఎగురవేసి అవతరణ వేడుకల్లో పాల్గొన్నారు.

# ఆవిర్భావం మాకు కాదు... అన్నట్టుగా ప్రభుత్వ అధికారుల తీరు

**తెరుచుకోని మండల విద్యావనరుల కార్యాలయం**

**తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున సమయం మధ్యాహ్నం 3:00 గంటలకే జెండాను తీసివేసిన ఎంఆర్సి ఉద్యోగి**

**పట్టించుకోని అధికారులు**

**తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 02:**
ఖానాపురం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ పక్కనే ఉన్న మండల విద్య వనరుల కేంద్రం ది వింత పరిస్థితి. సెలవులు పాఠశాలకు కేటాయించారు. కానీ ఎం ఆర్ సి కి కాదనే విషయం మర్చిపోయారు. గత నెల రోజులుగా తెరుచుకోవడం లేదని మండల ప్రజలు అనుకుంటున్నారు. అక్కడ ఆఫీస్ ఉన్నదని ఎంపీడీవో మర్చిపోయారు. పర్యవేక్షణ చేయవలసిన ఎంపీడీవో నాకు సంబంధం లేదని చెప్పడం జరిగింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున జాతీయ జెండా ఆవిష్కరణ తర్వాత 9 గంటలకే మూసివేశారు. ఆర్.టి.ఐ అప్లికేషన్ ఇవ్వడానికి వెళ్లిన దరఖాస్తుదారునికి తాళం వేశారని ఎం ఆర్ సి కార్యాలయం కనబడడంతో సదరు ఎంఈఓ కు పలు మార్లు ఫోన్ చేసిన ఎటువంటి బదులు ఇవ్వలేదు. ఈ విషయం కలెక్టర్, డిఇఓ కుఫోన్



ద్వారా తెలపడం జరిగింది. అదే సమయంలో జెండా తొలగించడానికి వచ్చిన ఎమ్మెస్ కోఆర్డినేటర్ను అడగగా నాకు సంబంధం లేదు ఎంఈఓను అడగండి అని గుడ్డిగా సమాధానం చెప్పాడు. ఆర్టిఐ అప్లికేషన్ ఇవ్వగా కనీసం ఆఫీస్ తాళం తీయకుండానే, స్టాంపు వేయకుండానే తీసుకున్నాడు. ఇదేంటి అని అడగగా మా ఇష్టమని అమర్యాదగా ప్రవర్తించాడు. మూడు గంటలకే జాతీయ జెండా ను తొలగించామని అడగగా మికు సంబంధం లేదన్నారు. జాతీయ జెండాను అవశతం చేసి అవమానం చేశాడు. ప్రతి ఎమ్మార్సీకి వచ్చే వారిపై ఎంఈఓ, ఎమ్మెస్ ఇలానే ప్రవర్తిస్తారని మండల ప్రజలు అనుకుంటున్నారు. కావున అవతరణ దినోత్సవం రోజున కార్యాలయం మూసివేసిన ఎంఈఓ, జాతీయ జెండాను అవమానం కల్పించిన ఎమ్మెస్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎస్సై సిహెచ్ .రఘుపతి**



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 02:**
ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్సై సిహెచ్ రఘుపతి చే జాతీయ పతాకావిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల విద్యార్థుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈనాటికి 11 వసంతాలు పూర్తి అయినవని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ పండుగ నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ. ఇది అన్నీ జిల్లాలో ఉత్సవాలు జరుగుతాయి, మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు అందించడం జరుగుతుందని, విద్యుత్ దీపాలతో కార్యాలయ భవనాన్ని అలంకరించడం జరిగింది. అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆరున్నరథ శబ్దాల ఆకాంక్ష. తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించి, అమరులకు నివాళులు అర్పించిన రోజు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలన సంస్థ పోస్టర్నఆవిష్కరించిన వ్యవస్థాపకులు పుల్లూరి. కుమారస్వామి



**తొవ్వ,ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 02:**
ఖానాపురం మండల కేంద్రంలో అవినీతి నిర్మూలన సంస్థ పోస్టర్ ను సంస్థ వ్యవస్థాపకులు శ్రీ పుల్లూరి కుమారస్వామి విడుదల చేయనైనిధి.ఈ సందర్భంగా మాట్లాడుతూ అవినీతి దళారీ వ్యవస్థ నిర్మూలిస్తేనే సామాన్య ప్రజలు రైతులు సంతోషంగా జీవించగలరు. విద్యావంతులు సైతం ఓటు విలువ, ఓటు శక్తి తెలియక, మనం గుడ్డిగా ఎవరినో గెలిపించటం హాస్యాస్పదంగా ఉంది. సర్వతి పుత్రులైన విద్యావంతులు ఓట్ల టైములో ఓటు విలువ ఓటు శక్తి ప్రజలకు తెలియపరిచి దమ్మున్న నాయకులను గెలిపించుకోవాలి. ఓటు విలువ తెలిసిన ప్రతి ఒక్కరు ఓట్లటైములో ఒక్క నెల రోజులు ఇబ్బందిపడినట్లయితే దమ్మున్న నాయకుని గెలుపుతో ఐదు సంవత్సరాలప్రజలు రైతులు సంతోషంగా ఉండగలరు. అధికారుల అవినీతి దళారీల దోపిడీ తగ్గినప్పుడే సమాజానికి మేలు జరగ అవకాశం కలవు. ఏ రంగమైన అభివృద్ధి చెందాలంటే దమ్మున్న నాయకుడు మన ప్రాంతంలో ఉండాలి, గెలిపించుకోవాలి. ఈ కార్యక్రమంలో వెంకట్రాంనర్సయ్య బత్తిని శ్రీనివాస్ గౌడ్ ప్రకాశరావు రామస్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డీఐజి బానోత్ జుగల్ కిషోర్‌కు ఘన సన్మానం



**తొవ్వ,గార్ల జూన్02**
గార్ల మండలం అంజనాపురం గ్రామానికి చెందిన బానోత్ జుగల్ కిషోర్ కటక్ లో ఐపీఎస్ గా విధులు నిర్వహిస్తూ డిఐజి ప్రమోషన్ పొందినందున హర్షం తెలియజేస్తూ అంజనాపురం గ్రామ యూత్ సభ్యులు కిషోర్ ను ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. గిరిజన తండాలో పుట్టి ఆ గ్రామంతోపాటు మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావడం హర్షించతగ్గ విషయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు రాజు,అజ్మీర వెంకన్న సాయికుమార్, సంపత్, మురళి, కిరణ్ ,సురేష్, బాలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక దందా..

## అధికారుల పట్టింపు లేఖనా... మామూళ్ల మత్తులో ఉన్నారా..?

**రాత్రి పగలు తేడా లేకుండా మండల వ్యాప్తంగా దందా..?**

**గోదావరి ఇసుక చాటున ఏటి ఇసుక దందాలు..**

**డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లు...**

**నెంబర్ ప్లేట్ లేని వాహనాలు..**

**ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా...**

**అక్రమ ఇసుక డంపులు ..జోరుగా విక్రయాలు..**



**తొవ్వ ,కేసముద్రం ,జూన్ 02:**
మండల వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయింది .ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని ఆయా గ్రామాలలో ఇసుక మాఫియా రోజురోజుకు రెచ్చిపోతూ రోజుకు పదులలో ట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం మిన్నకుండి పోతున్నారు. మరి ఇదంతా తతంగం అధికారుల అండతోటే నడుస్తుందా.. మండలంలోని వట్టివాగు సహా ఇతర గ్రామాలలో పదుల సంఖ్యలో అక్రమ ఇసుక రవాణా రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుంది. మండలంలోనే కాకుండా చుట్టుపక్కల మండలాలలోని ఏటి ఇసుకను అక్రమంగా తరలిస్తూ ఇసుకాసురులు లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే ఒక ఇసుక ట్రాక్టర్ రూ.5 వేల నుండి రూ.6 వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.మరి ట్రాక్టర్ యజమానుల తీరు ఇసుక ఇంటి ముందుకి వస్తుందంటే ప్రభుత్వ చాలానాకు డబ్బులు కడితే వస్తుందని చెప్పుకుంటూ ఏ ప్రభుత్వ కార్యాలయానికి కూడా పన్ను చెల్లించకుండా ఇంత భారీగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడానికి గల కారణమేమిటో.. ఇదిలా ఉండగా ట్రాక్టర్ యజమానులు మేము అధికారులకు ముడుపులు చెల్లిస్తామని బహిరంగంగానే చెప్పడం తెర వెనుక ఏం జరుగుతుంది.. మరికొందరు ఇసుక దందాల కోసం ట్రాక్టర్లను కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వ ఆర్టీఏ నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్స్ లేకుండా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ లైసెన్స్ లేని డ్రైవర్లను నియమిస్తూ దందాలు చేస్తున్నారని విమర్శలు వెల్లవెత్తుతున్నాయి.. ఇక ఇసుక దందా మూడు పూలు ఆరు కాయలు అనే విధంగా లాభసాటిగా ఉండడంతో రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా ఇసుక దందాను నిర్వహిస్తున్నారు. అక్రమ వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది కొంతమంది ఇసుక మాఫియా యజమానులు సిండికేట్ గా మారి సహజ సంపదను అక్రమంగా దోచేస్తూ నడవడంతో నీటి వనరులు అడుగంటి వాగులపై ఆధారపడి పంటలను పండిస్తున్న రైతులకు నీటి చుక్క లేకుండా పోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక దందా చేపడుతున్న వారి ఆగడాలకు చెక్ పెడతారా... అక్రమ ఇసుక డంపులను సీజ్ చేస్తారా మామూల మత్తులోనే ఉంటారా...లేదా వేచి చూద్దాం...





# ఎందరో అమర వీరుల త్యాగఫలం తెలంగాణ స్వరాష్ట్రం

## తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ



**తొవ్వ,గార్ల జూన్ 02**
ఎందరో అమర వీరుల త్యాగఫలం తెలంగాణ స్వరాష్ట్రమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం విశ్వ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడం లేదని విశ్వ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ పాలకుల అసమర్ధత, నిధుల దుర్వినియోగం, అవినీతి, బంధుప్రీతి, ప్రాంతీయ వివక్షత, ప్రాంతీయ నిధుల మళ్లింపు, నీళ్ల దోపిడీ తదితర అవలక్షణాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా మారాయని అన్నారు. అధికార పంపిణీ, నిధుల పంపిణీ అన్ని ప్రాంతాలకు సమానంగా జరగకుండా చేస్తూ ప్రాంతాల, సమూహాల, కులాల,తెగల మధ్య అసమానతలను ప్రోత్సహించడం పాలకులకు సరైనది కాదని ఆయన పాలకులను హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో అంతర్గత జల దోపిడికి, నిధుల దోపిడీకి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచిందన్నారు. ఒక్క జిల్లాకు ముగ్గురు మంత్రులను కేటాయిస్తూ కొన్ని జిల్లాలకు అసలు మంత్రులనే కేటాయించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాళోజీ మాటలను గుర్తు చేస్తూ "ప్రాంతేతరుడు దోపిడీ చేస్తే ప్రాంతం దాటే దాకా తన్ని తరుముదాం - ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాంతంలోనే పాతర పెడదాం" అనే నినాదంతో తెలంగాణ ప్రజలు అంతర్గత దోపిడి, వివక్షతలను ఎదిరిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే అభివృద్ధిగా భావించడం వల్ల భవిష్యత్తు సమాజానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గద్దర్ అవార్డుల ఎంపిక గద్దర్ పోరాట స్ఫూర్తి కి తెలంగాణ స్ఫూర్తికి పూర్తి విరుద్ధంగా నిర్వహించడాన్ని తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని దీన్ని పాలకులు గుర్తించి తమ పద్ధతి మార్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు వజ్రం నాగేశ్వరరావు, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ సిపిఐ నాయకులు పోతుల నరసింహారావు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, దీకొండ రాము, తెలంగాణ ఉద్యమకారులు నాగాచారి, ఎస్కే జానీ, మల్లి బాబు, డి ఎస్ ఎఫ్ ఐ మాలోత్ శాంతి కుమార్ పిల్లలమర్రి వీరస్వామి, కొమ్మరాజు జగదీష్, శ్రీను, పల్లెబోయిన మోహన్ యాదవ్, వల్లపు దాసు వెంకటేశ్వర్లు, మధులకర్ శివాజీ, ఎట్టి రామ దొర, బాలాజీ నాయక్, కాముని శ్రీనివాస్, కత్తి బాలరాజు,మైస ఐలేష్, మహిషా అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరులత్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు..

**గుగులోత్ వీరు నాయక్ టౌన్ అధ్యక్షులు**



**తొవ్వ,కేసముద్రం,జూన్ 02:**
అమరులత్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని బీఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. జాతీయ జెండా ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కెసిఆర్ ప్రాణ త్యాగం కు సిద్ధపడినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లిమాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ మాజీ జెడ్పీటిసి శ్రీనాథ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నజీర్ మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ ధనసరి సర్పంచ్ రవీందర్ రెడ్డి కో ఆప్షన్ నజ్జు మాజీ ఎంపిటిసి సట్ల వెంకన్న మాజీ వార్డ్ నెంబర్ నర్సింగం వెంకటేశ్వర్లు లలిత వెంకన్న చిట్యాల వీరన్న బిర్రు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**తొవ్వ,గార్ల జూన్02**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గార్ల మండలం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గార్ల మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఎగరవేశారు .అనంతరం మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ ఏర్పడినది అమరుల ఆకాంక్షల ఆశయాల కోసం సకల జనులందరూ కృషి చేయాలని ఆయన కోరారు.అసువులు బాసిన తెలంగాణ అమర వీరులందరికీ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగావతి లక్ష్మణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ నాయుడు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, కడియం వెంకన్న, సొసైటీ సీఈవో వెంకటేశ్వర్లు తదితర సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో ఆరుగురు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఉత్తీర్ణత

**ప్రిన్సిపాల్ గట్ల సురేందర్**



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, జూన్ 02:**
ప్రతిష్టాత్మక ఐఐటీలలో ప్రవేశం కొరకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో తమ ఆరుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరుగురిలో ఎం. సత్తిరాం 1221 మరియు బి. కార్తీక్ 1802 ర్యాంకులు సాధించి నేరుగా ఐఐటీలలో సీట్లు పొందే అర్హత సాధించారని తెలిపారు. అదేవిధంగా బి.బాలకృష్ణ 07, ఎస్. మహేష్ 679, కే. విష్ణు 930, డి. రాజ్ కుమార్ 2012 ప్రిపరేటరీ ర్యాంకులు సాధించి ఐఐటీలలో ఐదు సంవత్సరాల కోర్సులలో ప్రవేశం పొందే అర్హత సాధించినట్లు తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని గిరిజన గురుకులాల సెక్రటరీ శ్రీమతి సీతాలక్ష్మి, అడిషనల్ సెక్రటరీ మాధవి లత,డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్న , ఓ ఎస్ డి స్పెషల్ స్కూల్స్ నటరాజన్ మరియు ఇతర ఉన్నతాధికారులు అభినందించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తొవ్వ, కేసముద్రం ,జూన్ 02:**



కేసముద్రం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ప్రసన్నా రాణి ,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్డీఓ పిడి మధుసూదన్ రాజ్, తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జి .వివేక్, పోలీస్ స్టేషన్లో ఎస్సై మురళీధర్ రాజ్, సొసైటీ కార్యాలయాల్లో చైర్మన్లు మర్రి రంగారావు, దీకొండ వెంకన్న, పిహెచ్సిలో డాక్టర్ నంది కిషోర్ ,మహిళా సమైక్య కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు అమృత, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈఓ రాజేందర్ జాతీయ పతకాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి, డిప్యూటీ తాసిల్దార్ రాగం ఎర్రయ్య, ఏపీఎం రాజీవ్, మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వర రావు, సొసైటీల ఈవోలు మల్లారెడ్డి ,ఎల్లయ్య, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిపి నూతన భవనంలో తెలంగాణ రాష్ట్ర

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### గ్రామపంచాయతీ నూతన భవనంలో సేవలు ప్రారంభం

### స్పెషల్ ఆఫీసర్ కిన్నెర యాకయ్య

**తొవ్వ, నర్సింహులపేట. జూన్. 02**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నరసింహులపేట మండలం గోల్ బోడ్కా తండా లో సోమవారం ఘనంగా నిర్వహించారు. గోల్ బోడ్కా తండా గ్రామపంచాయతీ నూతన కార్యాలయం దన్ సింగ్ తండా శివారులో గ్రామ స్పెషల్ ఆఫీసర్ స్థానిక ఎంపీడీవో కిన్నెర యాకయ్య తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించారు.

అనంతరం నూతన గ్రామపంచాయతీ భవనంలో సేవలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి నూతన గ్రామపంచాయతీ భవనంలో ప్రజలకు అందుబాటులో పంచాయతీ కార్యదర్శి వుంటూ ప్రభుత్వ సేవలు అందిస్తారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాష పంగు వెంకన్న, గోల్ బోడ్కా తండ మాజీ సర్పంచ్ బాదావత్ సరోజా -కిషన్ నాయక్, బాదావత్ వెంకన్న, ఆశా వర్కర్ రసూల్ బి, లూనావత్ సురేష్, కోటేష్, భూక్య వీరన్న తదితరులతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పిల్లల్లో ఉన్న కళల్ని ప్రోత్సహించడం

# తల్లిదండ్రుల బాధ్యత

### మాజీ ఎం పి పసునూరి దయాకర్





**హన్మకొండ, జూన్ 02**
సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ మూడవ వార్షికోత్సవ సంబరాలు హనుమకొండ తనిష్క్ జువెల్లెర్స్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన సందర్భంగా మాజీ ఎం పి పసునూరి దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిల్లల్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లల్లో చదువే కాకుండా ఇతర ఆసక్తులను, అభిరుచులను గమనించి వాటిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకుంటారని ఇది తల్లిదండ్రుల బాధ్యత అని, తను ఎం పి కాకుండా ఒక ఆర్టిస్ట్ అని చిత్ర కళతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అకాడమీ డైరెక్టర్ మంజుల మాట్లాడుతూ అకాడమీ ఏర్పాటు చేసి చిన్నారులకు తనకు నచ్చిన, వచ్చిన విద్యను పంచడం అదృష్టం అని, చాలా మంది చిన్నారులు తమ అకాడమీ ద్వారా చిత్రకళలో శిక్షణ తీసుకుంటున్నారని, ప్రతి నెల ఒక పోటీ నిర్వహిస్తూ, బహుమతులు అందిస్తున్నానని, మూడు సార్లు వేసవి కాలం లో క్యాంప్ లు ఏర్పాటు చేసి పిల్లలను చిత్ర కళలో మెళకువలు నేర్పిస్తున్నానని ఇదే విధంగా చారిత్రక వరంగల్ లో ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ ఉంటే ఎంతో మందికి ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 7 గురు ప్రముఖ ఆర్టిస్టులు గిరిధర్ అరసవల్లి, డా లింగరాజు, సుజాత వెంకట్, పావని, బీర శ్రీనివాస్, అబ్దుల్ రాయబోస్, జయశ్రీ ప్రభాకర్ లకు విజువల్ మాస్ట్రో అవార్డులను దయాకర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జై జవాన్ పేరుతో నిర్వహించిన 23 వ డ్రాయింగ్ పోటీలో దాదాపు 60 మంది చిన్నారులు పాల్గొన్నారు. పోటీ అనంతరం సర్టిఫికెట్లు, విజేతలకు బహుమతులు అందించారు.. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి విజయ్ కుమార్ , చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్, విప్పనపల్లి రవి కుమార్ అడ్వకేట్, విద్యాంచల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరి నాథ రావు, హరి ప్రియ, సుధ, వినీల, తనిష్క్ మేనేజర్ రావణ వర్మ, సంజన, విరాట్ సాయి, రఘుపతి, రాజ్ కుమార్, లతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. పిల్లల తో ఫాన్సీ డ్రెస్ షో నిర్వహించడం కొసమెరుపు

## తెలంగాణ స్వరాష్ట్ర సాధనకోసం

# అలుపెరగని పోరాటం చేసిన పొన్నం

### - రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు - యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి,శనిగరపు సాహు

**ఎల్కతుర్తి, జూన్ 02**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సాహు రాష్ట్ర ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని అభివృద్ధి , సంక్షేమం రెండు జోడెద్దుల పరిగెడుతుందని సాహు కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 65 వేల కి పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుందని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ ,విద్యా,వైద్యం , పారిశ్రామిక రంగం,సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ తల్లి సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది అని సాహు పేర్కొన్నారు. ఆనాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధనకోసం అలుపెరగని పోరాటం చేసిన తెలంగాణ తెచ్చిన ఉద్యమ నాయకులు పొన్నం ప్రభాకర్ అని సాహు అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన, అలుపెరగని వీరుడు పోరాట యోధుడు పేదల పక్షపాతి నిష్కల్మషమైన నాయకుడు, సహచర ఎంపీలు పెప్పర్ స్ప్రే తో దాడి చేసి ఊపిరి ఆడకుండా చేసిన కూడా, ప్రాణాలకు తెగించి పార్లమెంటు సెంట్రల్ హాల్లో తెలంగాణ బిల్లు పాస్ చేయించిన ఒకే ఒక్క నాయకుడు పొన్నం ప్రభాకర్ పోరాటం అజరామరం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను అడ్డుకుంటే అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హెలికాప్టర్ ను గాల్లోనే పేల్చేస్తానని శపథం చేసి, తెలంగాణ ఉద్యమకారులకు కొండంత ఊపిరి అందిచిన దమ్మున్న నాయకుడు పొన్నం ప్రభాకర్ అని సాహు కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గొడిశాల వినయ్ గౌడ్,ఎల్కతుర్తి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యువరాజ్, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు ప్రదీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నితిన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితాలు ప్రజలందరికీ అందాలి

### తెలంగాణ 12వ అవతరణ దినోత్సవ వేడుకలు సీనియర్ సివిల్ జడ్జి జి సబిత గారు పిలుపు

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 02**



తెలంగాణ కోసం ప్రాణాలర్పించి తెలంగాణను సాధించుకున్న అమరవీల అమరవీరుల త్యాగ ఫలితాలు ప్రజలందరికీ అందాలని సీనియర్ సివిల్ జడ్జ్ జి సబిత గారు అన్నారు. సోమవారం తెలంగాణ పన్నెండు అవతరణ దినోత్సవ వేడుకలు కోర్టు ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పేద పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సభలో మాట్లాడారు . ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ ,సీనియర్ అడ్వకేట్ ఉయ్యాల హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షులు యాదాసు యాదయ్య, ప్రధాన కార్యదర్శి మొగులయ్య, బర్ల డేవిడ్, కెమెరామదాసు, బాతరాజు అశోక్ ,గాలి లింగయ్య ,ఏళ్ళ శ్రీశైలం, మామిడి వెంకటరెడ్డి, నోముల స్వామి ,దినేష్, బాలరాజు, శ్రవణ్ కుమార్, గడ్డం నరసింహ, సూపర్ ఇండెంట్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: జూన్ 02**
రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించి ,అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ14 సంవత్సరాల కెసిఆర్ ఉద్యమాన్ని సకల జనుల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, ఎందరో త్యాగదనుల కృషి అని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,గొరిగే నరసింహ, పున్న వెంకటేశం, ఎండి అమీర్ ,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, ఎస్.కె చాంద్ ,మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు బత్తుల వెంకన్న, కోనూరు ముత్తయ్య ,జంగిలి నరసింహ ,నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య ,ఎండి ఎజాస ,వివిధ గ్రామాల అధ్యక్షులు పైల్ల ప్రతాపరెడ్డి, గర్దాస్ విక్రమ్, గంగుల రాఘవరెడ్డి ,బుర్ర శ్రీశైలం ,నాయకులు మోటి రవీందర్ ,పులిపలుపుల వీరస్వామి ,బొడ్డుపల్లి రాజు, ఎడ్ల రామచంద్రారెడ్డి, అంతటి మల్లేశం, నల్ల సైదులు ,మేడి కృష్ణ ,రేముడాల వెంకన్న, కల్లూరి నరేష్ ,ఎండి అంజద్, వంగాల సాయికుమార్ ,గట్టు శేఖర్ ,పండుగ వెంకన్న, నోముల లింగస్వామి ,మేకల రాములు ,నోముల పెద్ద శంకర్, మల్లెబోయిన కృష్ణ ,మల్లయ్య, అంజయ్య ,నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

## చదువుకు పేదరికం అడ్డుకాదు...

### పదవ తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు, శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి



**తొవ్వ ,సంస్థాన్ నారాయణపురం, జూన్ 2:**
మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న జునైరా మహవిష్ ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 544 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిందని . జిల్లా కలెక్టర్ హనుమంతరావు , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభిందనిచారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థిని ని సత్కరించి సైకిల్ ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినా కూడా కష్టపడి చదువుకొని మండల టాపర్ గా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యార్థినికి అండగా ఉంటానని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన జునైరా మహవిష్ తండ్రి ఖాజా చిన్న చిన్న పనులుచేస్తూ ఉన్నపటికీ తండ్రి సహకారం ప్రభుత్వ అధికారుల ప్రోత్సాహం తో అధిక మార్కులు సాధించి విజయం సాధించారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# తొవ్వ

సామాన్యుని అవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

మంగళవారం తేదీ :3-06-2025 www. thovva e papaer










# ఉమ్మడి జిల్లాలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు



page 2

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్,

### అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు





తొవ్వ ,ప్రతినిధి ,మే 31: మహబూబాబాద్ కలెక్టరేట్ ఆవరణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విప్ ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఈ సందర్భంగా విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు.అంతకుముందు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యమురళీ నాయక్ , అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీర బ్రహ్మచారి, డీఎఫ్ఓ విశాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



# ఇందిరమ్మ ప్రభుత్వంలో అర్హులకే పథకాలు

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 02:** దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రతి ఒక్కరి సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి పని చేస్తుందన్నారు, ఆయన మరిపెడ మండల కేంద్రంలో జూన్ రెండవ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు పంపిణీ, పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం, నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం కట్టుబడి ఉందని ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు,పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి





ప్రభుత్వం 5 లక్షల మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి పక్కా గృహాలను





నిర్మించడం జరుగుతుంది అని అన్నారు, గత ప్రభుత్వంలో అనేక భూ సమస్యలు ఉండేవి అని ఆ సమస్యలను పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం మన ప్రభుత్వం నూతన రెవెన్యూ ఆర్ఓఆర్ చట్టం ప్రవేశ పెట్టడం జరిగింది అని దాని ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయమైన వేగమైన భూ సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాలను స్వీకరించడం జరిగింది అని రేపటి నుండి జూన్ 20 వరకు పూర్తిస్థాయిలో గ్రామ రెవెన్యూ సభలు నిర్వహించి ప్రజల యొక్క భూ సమస్యల వివరాలను సేకరించి పరిష్కరించడం కోసం కృషి చేస్తుందన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సంబంధిత గృహ నిర్మాణం, వ్యవసాయ, రెవెన్యూ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నాన్న లచే ప్రారంభించిన విజయ డెంటల్....

## డాక్టర్. ఏ .రవి కృష్ణ....

**తౌవ్వ, ప్రతినిధి, నర్సంపేట, జూన్ 02:**




నర్సంపేట పట్టణంలోని నూతనంగా విజయ డెంటల్ క్లినిక్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మా డెంటల్ క్లినిక్ మా రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణ అందించడానికి అత్యాధునిక సౌకర్యాలతో అమర్చబడి ఉంది. సౌకర్యవంతమైన మరియు స్వాగతించే వాతావరణంలో అత్యంత స్థాయి ఎంత సేవలను అందించడానికి మేము నిరంతరం కృషి చేస్తాం. మా ప్రత్యేకతలు అదూనూతన నూతన దంతా విధానాలు అద్భుతమైన నోటి సంరక్షణ, దంత ఇంప్లాంట్ మరి ఇతర చికిత్స సేవలను అందించడం కోసం నర్సంపేట పట్టణంలో అత్యుత్తమ డెంటల్ హాస్పిటల్ గా ఎంపిక చేసుకున్నాం. మేము అధునాతన సాంకేతికతలను ఉపయోగిస్తూ వీటితో సహా అనేక రకాల విధానాలను అందిస్తున్నాం. దీనిలో భాగంగా ఇంప్లాంట్ డెంటిస్ట్, నొప్పి లేకుండా రూట్ కెనాల్ తెరఫీ, పన్ను పీకుట, టూత్ బ్రిడ్జిన్, దంత కలుపులు, దంతాల భర్తీ చేయడం జరుగుతుంది. మా అధునాతన సాంకేతిక లు నొప్పి లేకుండా చికిత్సలు మరియు తక్కువ రికవరీ సమయాన్ని నిర్ధారిస్తాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, విజిటర్స్, పొలిటికల్ లీడర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో ఉన్న కళల్ని ప్రోత్సహించడం తల్లిదండ్రుల బాధ్యత.

## మాజీ ఎం పి . పసునూరి దయాకర్



**హనంకొండ,జూన్ 03:**


పిల్లల్లో ఉన్న కళల్ని ప్రోత్సహించడం తల్లిదండ్రుల బాధ్యత.అని మాజీ ఎం పి పసునూరి దయాకర్ రావు అన్నారు . సోమవారం సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ మూడవ వార్షికోత్సవ సంబరాలు హనుమకొండ తనిష్క్ జువెల్లర్స్  కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపి  పసునూరి దయాకర్ హాజరై మాట్లాడుతూ .. పిల్లల్ని ఉద్దేశించి చదువే కాకుండా ఇతర ఆసక్తులను, అభిరుచులను గమనించి వాటిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకుంటారని .. ఇది తల్లిదండ్రుల బాధ్యత అని, తను ఎం పి కాకుండా ఒక ఆర్టీస్ట్ అని చిత్ర కళతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.. అకాడమీ డైరెక్టర్ మంజుల మాట్లాడుతూ అకాడమీ ఏర్పాటు చేసి చిన్నారులకు తనకు నచ్చిన, వచ్చిన విద్యను పంచడం  అదృష్టం అని, చాలా మంది చిన్నారులు తమ అకాడమీ ద్వారా చిత్రకళలో శిక్షణ తీసుకుంటున్నారని, ప్రతి నెల ఒక పోటీ నిర్వహిస్తూ, బహుమతులు అందిస్తున్నానని, మూడు సార్లు వేసవి కాలం లో క్యాంప్ లు ఏర్పాటు చేసి పిల్లలను చిత్ర కళలో మెళకువలు నేర్పిస్తున్నానని ఇదే విధంగా చారిత్రక వరంగల్ లో ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ ఉంటే ఎంతో మందికి ఉపయోగ పడుతుందని అన్నారు... ఈ కార్యక్రమం లో  ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 7 గురు ప్రముఖ ఆర్టిస్టులు గిరిధర్ అరసవల్లి, డా లింగరాజు, సుజాత వెంకట్, పావని, బీర శ్రీనివాస్, అబ్దుల్ రాయబోస్, జయశ్రీ ప్రభాకర్ లకు విజువల్ మాస్ట్రో అవార్డులను దయాకర్ చేతుల మీదుగా అందించారు... ఈ సందర్భంగా జై జవాన్ పేరుతో నిర్వహించిన 23 వ డ్రాయింగ్ పోటీలో దాదాపు 60 మంది చిన్నారులు పాల్గొన్నారు... పోటీ అనంతరం సర్టిఫికెట్లు, విజేతలకు బహుమతులు అందించారు.. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి విజయ్ కుమార్ , చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్, విప్పనపల్లి రవి కుమార్ అడ్వకేట్, విద్యాంచల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరి నాథ రావు, హరి ప్రియ, సుధ, వినీల, తనిష్క్ మేనేజర్ రావణ వర్మ, సంజన, విరాట్ సాయి, రఘుపతి, రాజ్ కుమార్, లతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు...









# పాలకుర్తి పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహ ఆవిష్కరణ ....

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొవ్వ ,పాలకుర్తి ,జూన్ 02:**



పాలకుర్తి పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ  విగ్రహాన్ని  సోమవారం శాసనసభ్యురాలు  యశస్విని రెడ్డి  నియోజకవర్గ ఇంచార్జ్  ఝాన్సీ రాజేందర్ రెడ్డి  సంయుక్తంగా ఆవిష్కరించారు. గాంధీజీ ఆదర్శాలను స్మరించుకుంటూ, సామాజిక సమత్వం, శాంతి, అహింస వంటి విలువలను యువతలో నాటాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డిమాట్లాడుతూ.. మహాత్మా గాంధీ  భారతదేశానికి ఇచ్చిన సేవలు, ఆయన చూపిన మార్గం అనితరసాధ్యం. ఆయన ఆశయాలకే మనం పూనుకొని, గ్రామీణాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి కృషి చేయాలి. పాలకుర్తి ప్రజలకు ఈ విగ్రహం ఒక స్ఫూర్తిదాయక చిహ్నంగా నిలవాలి, అని పేర్కొన్నారు..ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గాంధీజీ జీవితమే ఒక సందేశం. సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు సాగాలన్నది ఆయన కల. ఈ విగ్రహం ద్వారా ఆ విలువలను ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ, అందరినీ సజీవంగా ప్రభావితం చేస్తుందని ఆశిస్తున్నాను, అని తెలిపారు..ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువత, పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఘనంగా నిర్వహించారు. పూలమాలలు, గాంధీజీ పట్ల నివాళులర్పణ, పాటల ప్రదర్శన తదితర కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి

# "నా తెలంగాణ – కోటి రతనాల వీణ" స్ఫూర్తి తో తెలంగాణ

## – పాలకుర్తిలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ...

## –ఆవిష్కరించిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తొవ్వ , పాలకుర్తి ప్రతినిధి,జూన్ 02:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి .. ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలో రెండవ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు పాల్గొన్నారు గతంలో రాష్ట్రంలో మొదటి నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. దాని అనంతరం రెండవ విగ్రహాన్ని పాలకుర్తిలో ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది..ఈ విగ్రహం ప్రత్యేకత ఏమిటంటే ు ఇది తెలంగాణ ఆడబిడ్డను ప్రతిబింబించేలా, ఒక సామాన్య మహిళ రూపంలో రూపొందించబడింది. ఆకుపచ్చ చీరలో, రాష్ట్రాన్ని ప్రతినిధించే పచ్చని పంటలతో అనుబంధంగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిఫలించేలా ఈ విగ్రహాన్ని తయారుచేశారు. ఇది ప్రతి తెలంగాణ వాసిలో గర్వభావాన్ని కలిగించేదిగా ఉంది..ఈ సందర్భంగా మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో గొప్పదైన చరిత్ర కలిగినది. తెలంగాణ తల్లి విగ్రహం మన జాతియైన ఆకాంక్షలకు, మన భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. పాలకుర్తిలో ఈ విగ్రహం ఏర్పాటవడం గొప్ప విషయం. ఇక్కడి ప్రజలు గొప్ప చరిత్రను కలిగి ఉన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది," అని




పేర్కొన్నారు..ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ఈ విగ్రహం స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి, మహిళల సంక్షేమానికి ఒక ప్రతీక. తెలంగాణ ఆడబిడ్డ ఎదుగుదలకు ఇది చిహ్నంగా నిలుస్తుంది. పాలకుర్తిలో రెండవ విగ్రహం ఏర్పాటు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను,అని చెప్పారు..ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ద్వారా మన సంస్కృతి, మన మూలాల పట్ల గౌరవాన్ని వ్యక్తీకరించాం. ఇది కేవలం విగ్రహ ఆవిష్కరణ మాత్రమే కాక, మహిళా శక్తికి అంకితమైన ఘట్టం కూడా, అని తెలిపారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలతో అలంకరించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..

## ఆరుట్ల గ్రామంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ ఆవిర్భావ వేడుకలు మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు అనంతరం జాతీయ జెండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో వంచాల మండల ఎం డి ఓ బాల శంకర్ తాసిల్దార్ వెంకటప్రసాద్ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు కావలి శ్రీనివాస్ ముదిరాజ్ చీరాల రమేష్ మంచాల సహకార చైర్మన్మావెదిరె హన్మంత్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జానీ పాషా వివిధ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు






# భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా ఆవిర్భవ వేడుకలు




















# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో
# ఘనంగా పాలకుర్తి నియోజకవర్గంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

## వర్ధన్నపేట లో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు




వర్ధన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ జెండా , జాతీయ జెండాలను మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమార స్వామి , పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్ ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వైసిపి మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ సర్పంచులు కౌన్సిలర్లు మాజీ ఎంపీటీసీలు మార్కెట్ చైర్మన్ డైరెక్టర్ ను మాజీ దినోత్సవ చైర్మన్లు టిఎస్ డైరెక్టర్లు డివిజన్ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు మొదలవారి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పర్వతగిరి లో భారస ఘనంగా ఆవిర్భావ వేడుకలు

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 03:**
పాలకుర్తి నియోజకవర్గం లోని పర్వతగిరి మండలంలో భారస ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ను జాతీయ జెండా పార్టీ జెండాను మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఎగురవేశారు . ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు , మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ పర్వతగిరి ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ చౌటపల్లి సొసైటీ చైర్మన్ గంధం బాలరాజు,మాజీ దౌలత్ నాగరాజు సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు , మాజీ చింత నెక్కొండ ఉప సర్పంచ్ దేవేందర్ చారి. మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శీనివాస్, మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్ భూక్య రవి. మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగల విజయ. శశిరేఖ. తదితరులు పాలుగోన్నారు.



## తొర్రూర్ లో భారస ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు




తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 02
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తొర్రూర్ పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు బీఆర్ఎస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ మంగలపల్లి శ్రీనివాస్ , బీఆర్ఎస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షులు రామిని (బిందు) శ్రీనివాస్ , బీఆర్ఎస్ పార్టీ తొర్రూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి , తొర్రూర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అంకూశ్ , ప్యాక్స్ డైరెక్టర్ జనార్ధన్ రాజు గారు, మాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య , గడ్డం సృష్టి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు, తొర్రూరు మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఆవుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ను పరామర్శించిన భారస నాయకులు



**తొవ్వ ,పాలకుర్తి జూన్ 03:**
పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామం.లోని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జోగు గోపి ని పార్టీ నాయకులూ శ్రేణులు సోమవారం ఇంటికి వెల్లి పరామర్శించారు ఇటీవల పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిలో గాయపడ్డ నాయకున్ని మాజీ మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు ఆయనకు అండగా నిలబడి ధైర్యం చెప్పారు